నేడు వింగ్స్ఇండియా షో ప్రారంభం

-నాలుగు రోజుల పాటు సందర్శకులను ఆకర్షించనున్న విమానాలు -కనువిందు చేయనున్న విన్యాసాలు

బేగంపేట జనవరి 27,ప్రభాతవార్త

బేగంపేట విమానాశ్రయంలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు విమానాల విన్యాసాలు సందర్శకులకు కనువిందు చేయనున్నాయి.ప్రతి రెండేళ్ల కొకసారి కేంద్ర విమాన యాన శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సంయుక్తంగా వింగ్స్ ఇండియా 2026నిర్వహించనున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించే విమాన విన్యాసాలను, విమానాలను చూసేందుకు సందర్శకులు బేగంపేట విమానాశ్రయానికి తరలి రానున్నారు.మొదటి రెండు రోజుల పాటు వ్యాపార,వాణిజ్య వేత్తలకు,చివరి రెండు రోజుల పాటు సామాన్యులకు అనుమతిస్తారు.మార్క్ జెఫ్రీ ఏరోబాటిక్స్, సూర్యకిరణ్ ఏరోబాటిక్స్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఆకాశంలో ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చేయనున్నారు.నాలుగు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం గం 10.నుంచి గం 11.30 నిల వరకు సూర్యకిరణ్ టీం,మధ్యాహ్నం గం 12 నుంచి గం 12.30నిలు,సాయంత్రం గం 4,నుంచి గం 4.30నిల వరకు మార్క్ జెఫ్రీ బృందం వైమానిక విన్యాసాలు ప్రదర్శించనున్నారు.ప్రారంభోత్సవం రోజు అదనంగా రాత్రి గం 7.30నిల నుంచి గం 8ల వరకు మార్క్ జెఫ్రీ బృందం ప్రదర్శన నిర్వహించనున్నారు. సాయంత్రం గం 6.30నిల నుంచి గం 7ల వరకు డ్రోన్ షో కనువిందు చేయనుంది.మొత్తం 13సార్లు విమాన విన్యాసాలు,ఒక డ్రోన్ షో నిర్వహించనున్నారు.బుక్‌మైషో ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చని వింగ్స్ ఇండియా 2026 వర్గాలు తెలియజేసాయి.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఇండియన్ ఏవియేషన్ 2026ను బుధవారం ప్రారంభించనున్నారు.ఈ ప్రదర్శనకు 200కు పైగా ప్రధాన కంపెనీలు పాల్గొంటున్నాయి. విమాన యాన సంస్థలు ఎయిర్‌బస్, సీఎస్ఐఆర్, ఏఎన్ఎల్,ఆర్కా ఏవియేషన్,డస్సాల్ట్ వంటి మరెన్నో తమ విమానాలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచి సందర్శకులకు కనువిందు చేయనున్నాయి.ఆగస్టా వెస్ట్‌ల్యాండ్,బెల్ హెలికాప్టర్లు, రష్యన్ హెలికాప్టర్,ఎయిర్‌బస్ హెలికాప్టర్ ఈ ప్రదర్శనలో పాల్గొననున్నాయి.

బేగంపేట విమానాశ్రయంలో సూర్యకిరణ్ టీం..రిహార్సల్స్...

బుధవారం బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా 2026ప్రారంభం కానుండటంతో ముందు రోజైన మంగళవారం సూర్యకిరణ్ టీం ఆధ్వర్యంలో ఆకాశంలో ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాల రిహార్సల్స్ చేసారు.ఇది తిలకించేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తమ భవనాలపైకి ఎక్కి విన్యాసాలను తిలకించారు.నాలుగు రోజులపాటు ఈ విన్యాసాలతో బేగంపేట విమానాశ్రయం సందర్శకుల సందడితో నిండిపోనుంది.

మహాత్మాగాంధీ వర్ధంతికి పగడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, జనవరి 27,ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ వర్ధంతికి వేడుకల ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. మంగళవారం బాపు ఘాట్‌ను సందర్శించి బాపు సమాధి, సెంట్రల్ మ్యూజియం హాల్, గాంధీ విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు పనులపై దిశానిర్దేశం చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ శాఖల వారీగా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 30 గాంధీ వర్ధంతి రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలాగే ఉన్నతాధికారులు బాపు ఘాట్‌లో మహాత్మ గాంధీకి నివాళులర్పిస్తారని కలెక్టర్ తెలిపారు. బాపు ఘాట్‌లో రిషప్షన్, బాపు సమాధి, సెంట్రల్ మ్యూజియం హాల్ లో శ్రద్ధాంజలి కార్యక్రమం కలదని అలాగే గాంధీజీ విగ్రహం వద్ద 2 నిముషాలు మౌనం ఉంటుందని తెలిపారు. సంబంధిత శాఖాధికారులు ప్రోటోకాల్ తప్పక పాటించాలని, ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి అన్నారు. అలాగే విద్యా శాఖ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా లైజనింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీటింగ్ కెపాసిటీ , భారీ కేడింగ్, ప్రెస్ గ్యాలరీ, మెడికల్ శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా పారిశుధ్య పనులను ముందస్తుగా ఎప్పటికప్పుడు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. బాపు ఘాట్ లోని రెండు గేట్ల వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని ఇలాంటి వచ్చేవారికి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామకృష్ణ , డీసీపీ వేణుగోపాల్ రెడ్డి, ఏసీపీ సయ్యద్ ఫయాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, తహసీల్దార్ ఆహాల్య రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్ అండ్ బి ఈఈ మనోహర్, ఈఈ జిహెచ్ఎంసి లాల్ సింగ్ , టూరిజం శాఖ అధికారి అజయ్, ఫైర్ అధికారి భాను ప్రసాద్,పాల్గొన్నారు.

బాపూఘాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

30న మాసం దుకాణాలు బంద్..

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని పశువుల వధశాలలు రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలు జనవరి 30న పూర్తిగా మూసివేయనున్నట్లు జిహెచ్ఎంసి తెలిపింది. స్టాండింగ్ కమిటీ తీర్మానం, అలాగే జిహెచ్ఎంసి చట్టం -1955లోని సెక్షన్ 533(బి) ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. ఈ ఆదేశాలను సంబంధిత అధికారులు కట్టుదిట్టంగా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలన్నారు. మాంసం దుకాణాల యజమానులు, నగర ప్రజలు ఈ మూసివేతకు సహకరించాలని జిహెచ్ఎంసి విజ్ఞప్తి చేసింది.

31న జిహెచ్ఎంసి బడ్జెట్ మీటింగ్

-ముహూర్తం ఖరారు చేసిన అధికారులు
-రూ.11,460కోట్ల మెగా బడ్జెట్‌పై కౌన్సిల్‌లో చర్చ
-ప్రస్తుత పాలకవర్గానికి ఇదే చివరి మీటింగ్

హైదరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త:

నగరాభివృద్ధి, పౌరుల అత్యవసర సేవల నిర్వహణకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే జిహెచ్ఎంసి కౌన్సిల్, స్టాండింగ్ కమిటీల సమావేశాలు తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 31న జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ మీటింగ్‌ను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా వచ్చే నెల 10వ తేదీతో ప్రస్తుత పాలక మండలి అధికార గడువు ముగియనున్నందున అంతలోపు స్టాండింగ్ కమిటీ, వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) కు సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను రూ. 11 వేల 460 కోట్లతో రూపకల్పన చేసిన జీహెచ్ఎంసీ మున్సిపల్ చట్టం ప్రకారం బడ్జెట్ ను ప్రవేశపెట్టి, సభ్యులు చర్చించినానంతరం కావల్సిన మార్పులు చేర్పులు చేసి ఆమోదించనునంది.ఇదిలా ఉండగా, ప్రస్తుత పాలక మండలి గడిచిన అయిదేళ్లలో ఎపుడు కూడా షెడ్యూల్ ప్రకారం సజావుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించలేదని విపక్షాలు మండిపడుతున్నాయి. కనీసం పాలక మండలి చివరి రోజుల్లోనైనా రెండు రోజుల పాటు స్పెషల్ కౌన్సిల్ నిర్వహించి, బడ్జెట్ తో పాటు ఇతర ప్రజాసమస్యలపై చర్చించి, సానుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని పలువురు కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. అయిదేళ్లు అధికారంలో ఉన్న పాలక మండలి ఇప్పటి వరకు అయిదు వార్షిక బడ్జెట్ లను ఆమోదించినా, ఆరో వార్షిక బడ్జెట్‌ను ఆమోదించే అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది.

మెగా బడ్జెట్..

దేశంలోనే అతి పెద్ద నగరంగా రూపాంతరం చెందిన గ్రేటర్ కోర్ అర్బన్ రీజియన్ ఏరియాకు జీహెచ్ఎంసీ రానున్న కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) కు మెగా బడ్జెట్ ను రూపకల్పన చేసింది. సుమారు రూ.11460 కోట్లతో మెగా బడ్జెట్ ను సిద్ధం చేసింది.. వర్తమాన ఆర్థిక సంవత్సరం (2025-26)నకు సంబంధించి రూపొందించిన రూ. 11 వేల 10 కోట్ల బడ్జెట తో పోల్చితే కొత్త వార్షిక బడ్జెట్ రూ 450 కోట్లు పెంచి రూపకల్పన చేశారు. ఇటీవలే జీహెచ్ఎంసీలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల అసరాలు, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని ఈ బడ్జెట్ ముసాయిదాను రూపొందించినట్లు సమాచారం. విలీన పట్టణ స్థానిక సంస్థల ఆదాయం, పెరగనున్న ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్ ఛార్జీలతో పాటు ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన భవన నిర్మాణ అనుమతుల నుంచి ఆశించిన స్థాయిలో ఆదాయం సమకూరుతున్నందున ఈ సారి రెవెన్యూ ఆదాయాన్ని రూ. 6441 కోట్లుగా పొందుపరిచారు. దీనికి తగినట్టుగానే రెవెన్యూ వ్యయాన్ని కూడా రూ. 4 వేల 57 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ మిగులు, రూ. 2,384 కోట్లు, పెట్టుబడుల వ్యయం, రూ. 7,403 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు.

షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగేనా..?

వచ్చే నెల 10వ తేదీతో జీహెచ్ఎంసీ పాలక మండలి అధికార గడువు ముగియనున్నందున జీహెచ్ఎంసీకి మళ్లీ షెడ్యూల్ ప్రకారం మళ్లీ కార్పొరేషన్ కు ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న ప్రశ్నకు ఛాన్స్ లేకపోవచ్చునన్న సమాధానాలు వస్తున్నాయి. ఫిబ్రవరి 10 తర్వాత స్పెషలాఫీసర్ పాలనను తీసుకువచ్చి, ఇప్పటికే ప్రతిపాదించి, మంజూరు చేసిన అభివృద్ధి పనులను పరిగెత్తించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీని మూడుముక్కలుగా విభిజించాలన్న విషయంపై ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ ఫిబ్రవరి 11న అధికారిక ప్రకటన రానుంది. అలాగే రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత సర్కారు స్పష్టమైన నిర్ణయం తీసుకునేందుకు అవకాశం కనిపిస్తుంది. ముఖ్యంగా సిటీలో సర్కారు ఏడాది క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసిన హెచ్ సిటీ పనులు ఇంకా గ్రౌండింగ్ కాకపోవటం, ఒక్క ప్రాజెక్టు కూడా పనులు ముందుకు సాగకపోవటంతో సర్కారు ఏడాది సమయం తీసుకుని, హెచ్ సిటీ పనులు విజుబిలిటీ స్థాయికి వచ్చిన తర్వాతే జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం.

రాయసముద్రం చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు

-హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, జనవరి 27,ప్రభాతవార్త:

రామచంద్రాపురం పరిధిలోని రాయసముద్రం చెరువును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామని ఈమేరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. గతంలో ఉన్న ప్రతిపాదనల మేరకు హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తే ఇందుకు ఉన్న ఆటంకాలను తొలగించి..అభివృద్ధిలో సహకరిస్తామన్నారు. చెరువు అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానిక అధికారులు, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చెరువు ఇన్‌లెట్లను, ఔట్‌లెట్లు ఎలా ఉన్నాయో గమనించి స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. రాయసముద్రం చెరువు సుమారు 120 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువును కేవలం ఒక నీటి వనరుగానే కాకుండా స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే ఒక చక్కని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారుల కోసం ప్లే ఏరియా, పార్కులు, అన్ని వయసుల వారు వ్యాయామం చేయడానికి పరికరాలు అందుబాటులోకి వస్తాయన్నారు. వలస పక్షులకు నిలయంగా ఉన్న ఈ చెరువును పూర్తి స్థాయిలో కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చెరువులోకి మురుగు నీరు చేరకుండా దారి మళ్లించే పైపులైన్ల నిర్మాణానికి బిహెచ్ఈఎల్ యాజమాన్యంతో మాట్లాడి వారి స్థలంలో పనులకు ఆటంకం లేకుండా చూస్తామని రంగనాథ్ తెలిపారు. చెరువు భూములపై బిహెచ్ఈఎల్ ఇతర ప్రభుత్వ సంస్థల మధ్య ఉన్న సాంకేతిక పరమైన వివాదాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులతో చర్చించి స్పష్టత ఇస్తామన్నారు. హైడ్రా అధికారులు వచ్చారంటే ఇళ్ళు కూల్చివేస్తారని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇప్పటికే నిర్మించుకున్న ఇళ్ళ విషయంలో హైడ్రా జోక్యం చేసుకోదు. కేవలం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు, ఇతర అడ్డంకులను తొలగించి ప్రజలందరికీ మేలు చేయడమే మా లక్ష్యం. తప్పనిసరి పరిస్థితుల్లో ఆక్రమణలు తొలగించాల్సి వస్తే..ప్రభుత్వం ద్వారా వారికి పరిహారం అందేలా చూస్తామన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, బీహెచ్ ఈఎల్ అధికారులతో పాటు.. స్థానిక నాయకులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు.

చెరువు పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు

గుండె తరుక్కుపోతోంది..

-అభంశుభం తెలియని ఐదేళ్ల చిన్నారి చేసిన నేరమేంటి : సిపి సజ్జనార్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనర్ ఎక్స్ వేదికగా "గుండె తరుక్కుపోతోంది..అభంశుభం తెలియని ఈ ఐదేళ్ల చిన్నారి చేసిన నేరమేంటి" అని ప్రశ్నించిన ట్వీట్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీపీ తన ట్వీట్లో "నాన్న బైక్ ముందు సీట్లో కూర్చుని, ఇంటికి వెళ్తున్నామని సంబరపడే లోపే.. మృత్యువు 'మాంజా' రూపంలో ఆమె మెడకు చుట్టుకుంది. ఆ చిన్నారి గొంతు తెగిపోతుంటే ఆ తండ్రి పడ్డ ఆవేదనకు ఎవరు బాధ్యులు. సంక్రాంతి అంటే సంతోషాలు పంచుకోవడం.. ఇలా శోకాన్ని మిల్చడం కాదు కదా. కొందరు తమ ఆనందం కోసం వాడే చైనా మాంజా ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. గుర్తుంచుకోండి.. అది కేవలం దారం కాదు, గాలిలో వేలాడే పదునైన కత్తి. దయచేసి ప్లాస్టిక్,నైలాన్ మాంజాను వాడకండి. పిల్లల చేతికి మరణాయుధాలు ఇవ్వకండి. అమ్మితే ఉపేక్షించం.. వాడితే వదిలిపెట్టం." అంటూ సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పూర్తి వివరాల్లోకెళితే గోకుల్ ప్లాట్‌లో నివాసం ఉండే ప్రేమ్‌సాగర్ తన కుటుంబంతో కలిసి ఖాజీపల్లి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వైపు వెళ్తుండగా మెట్రో పిల్లర్ నెంబర్ 781 వద్ద ద్విచక్ర వాహనంపై ముందు కూర్చున్న నిష్విక ఆదిత్య (5) కూతురు ఒక్కసారిగా పెద్దగా కేకలు పెట్టింది. దీంతో వాహనం ఆపి చూసిన ప్రేమ్‌సాగర్ చిన్నారి మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం అవుతుండటాన్ని గమనించాడు. మెడకు గాలిపటం ఎగరేసే మాంజా చుట్టుకుని ఉండటంతో మాంజా తొలగించి చిన్నారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా తీవ్ర రక్తస్రావం, మెడ భాగంలో లోతుగా కోసుకోవడంతో చిన్నారి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

నాలుగేళ్ల చిన్నారిపై వీధికుక్క దాడి

జూబ్లీహిల్స్, జనవరి 27, ప్రభాతవార్తః

ఖైరతాబాద్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న ఒక చిన్నారిపై వీధికుక్క దాడి చేసింది. వివరాల్లోకి వెళితే.. మల్లికార్జున్, రేవతిల కుమార్తె పాక శార్వి(4) మంగళవారం ఉదయం తన ఇంటి ముందు ఆడుకుంటుంది. అదే సమయంలో అటుగా వచ్చిన వీధికుక్క ఒక్కసారిగా చిన్నారిపై దాడికి పాల్పడింది. దీంతో చిన్నారి ముఖంపై చర్మం తెగిలోతైన గాయం అయ్యింది. చిన్నారి ఏడుపులు విన్న కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే అక్కడికి చేరుకున్నారు.చిన్నారిని హుటాహుటిన రెయిన్‌బో ఆసుపత్రికి తరలించారు. చిన్నారికి ఎలాంటి ప్రాణాపయం లేదని, శస్త్రచికిత్స అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ఘటన కు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లోనూ నమోదయ్యాయి. కాగా జరిగిన సంఘటనపై స్థానికులు వెటర్నరీ అధికారులపై మండిపడుతున్నారు. చిన్నారి స్థానికంగ ఉన్న పాఠశాలలో యూకేజీ చదువుతుంది.

గాయపడిని చిన్నారి.

నాంపల్లిలో మరో అగ్నిప్రమాదం

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త

48 గంటలు గడవకముందే నాంపల్లిలో మరో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విజయ్‌నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ పేలి దాని నిప్పు రవ్వలు పక్కనే ఉన్న ఐటీఐ గ్రిడ్లో ఉన్న ఒక డెంటింగ్ పెయింట్ షాప్‌లో పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమపాక సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లతో ఘటన స్థాసలానికి చేరుకొని మంటలను అదుపులో తెచ్చారు. ఒక టొయోటా క్రిస్తా, ఒక ఫోర్డ్ ఎండివోర్ కార్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో గత శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.ఒక ఫర్నిచర్ షాపులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే నాలుగు అంతస్తుల భవనం మొత్తానికి వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. 22 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది.. దట్టమైన పొగల కారణంగా రెస్క్యూ ఆపరేషన్ ఆలస్యమైంది. మంటల్లో చిక్కుకున్న ఐదు మృతదేహాలను గుర్తించి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వారిలో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గుర్తించిన అఖిల్ (7), ప్రణీత్ (11), హాబీబ్ (35), ఇంతియాజ్ (32), జేబీ (43) మృతదేహాలను గుర్తించి మార్చురీకి తరలించారు. ఈ ప్రమాద ఘటన మరువక ముందే మరో ఘటన జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

యువకుడి ఆత్మహత్య

పేట్ బషీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త : మానసిక ఒత్తిడికి గురై ఓ యువకుడు మంగళ వారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, ఈస్ట్ గోదావరి జిల్లా బాతుల వారి పేటకు చెందిన శీను బాబు (26) ఐదు నెలల క్రితం ఉపాధి నిమిత్తం హైద రాబాద్‌కు వచ్చి వెన్నెలగడ్డలో అద్దె గదిలో నివాసం ఉంటూ, డ్రైవర్‌గా పనిచేస్తు జీవనం సాగిస్తు న్నాడు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో మానసిక ఒత్తిడికి గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వాజ్‌పేయి నగర్ ఆర్‌యూబి శంకుస్థాపనలో క్రెడిట్ వార్

-ఉద్రిక్తతకు దారి తీసిన రాజకీయ వ్యాఖ్యలు

నేరేడ్‌మేట్, జనవరి 27,ప్రభాతవార్త : వాజ్‌పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బి) శంకుస్థాపన కార్యక్రమం రాజకీయ రగడకు దారితీసింది. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య క్రెడిట్ విషయంలో మాటల యుద్ధం చెలరేగడంతో కార్యక్రమం కొంతసేపు ఉద్రిక్తంగా మారింది.మంగళవారం నేరేడ్‌మెట్‌లో వాజ్ పెయినగర్ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముందుగా రైల్వే అధికారులు మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్ యూ బి నిర్మాణానికి తానే నిరంతరం కృషి చేశానని, వివిధ శాఖల అనుమతులు తెచ్చి పనులు ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే, స్టేజీ కింద ఉన్న బీజేపీ కార్యకర్తలు ఇది రాజకీయ వేదిక కాదంటూ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ క్రమంలో ఎమ్మెల్యే చేసిన కొన్ని వ్యాఖ్యలకు బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా స్పందించగా, ఒకవైపు జై తెలంగాణ అంటూ బీఆర్ఎస్ మద్దతుదారులు, మరోవైపు భారత్ మాతాకీ జై అంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేయడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని గమనించిన ఎంపీ ఈటల రాజేందర్ జోక్యం చేసుకుని కార్యకర్తలను శాంతింపజేశారు.అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వివరాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అనేక రైల్వే ప్రాజెక్టులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ యూ బి నిర్మాణానికి సంబంధించిన నిధులు, అనుమతుల విషయంలో తమ కృషి కూడా ఉందని చెప్పారు.స్టేజీ వద్ద బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం నినాదాలు చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగించారు.కాగా, రెండు వారాల క్రితం మచ్చబొల్లారంలో జరిగిన మరో ఆర్ యూ బి శంకుస్థాపన కార్యక్రమంలోనూ ఇలాంటి క్రెడిట్ వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన మరువకముందే మరోసారి ఇలాంటి పరిస్థితి తలెత్తడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు దూరంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులు వివాదాలకు కేంద్రబిందువుగా మారడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.

గచ్చిబౌలిలో ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అరెస్టు

గచ్చిబౌలి, జనవరి 27 ప్రభాతవార్త

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ డ్రగ్స్ విక్రయిస్తున్న ఓ ఐటి ఉద్యోగిని అరెస్టు చేసిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం... ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముత్యాల సాయికిరణ్(28) ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చి ఓ ఐటి సంస్థలో టెక్నికల్ సపోర్టుగా పనిచేస్తున్నాడు. గౌలిదొడ్డి కేశవనగర్‌లోని నెస్ట్ ఇన్ హోమ్స్ అపార్టుమెంటులో నివాసం ఉంటున్నాడు. కాగా తనకు పరిచయం అయిన రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి నిషేదిత ఎండీఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. కేశవనగర్‌లోని తన నివాసంలో డ్రగ్స్ ఉంచి విక్రయించేందుకు ప్రయత్నించాడు. కాగా ఈ విషయమై సమాచారం అందుకున్న ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు సాయికిరణ్ నివాసం మీద సోమవారం రాత్రి దాడి చేశారు. ఇంట్లో నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకొని సాయికిరణ్‌ను అరెస్టు చేశారు. ఇతనితో పాటు డ్రగ్స్ కొనుగోలు చేసేందుకు వచ్చిన నిజాంపేటకు చెందిన జి.కౌశిక్ (26), షాబాద్‌కు చెందిన ఏ.రాఘవేంద్రరెడ్డి (30)ల మీద సైతం కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు ద

సూరారం కాలనీ ప్రధాన రహదారిలో డ్రైనేజీ కంపు

వాహనదారులకు.. పాలచారులకు ఇబ్బందులు...

రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు

జీడిమెట్ల, జనవరి 27, ప్రభాతవార్త

సూరారం కాలనీ ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తూ తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంతో వాహనదారులు, పాదచారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓపెన్ నాలా మూసివేయడంతో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్డు మీదే ప్రవహిస్తూ ప్రజలకు నరకాన్ని తలపిస్తున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు గత ఏడాది నిర్మించిన ఓపెన్ నాలా ద్వారా వర్షపు నీరు, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేదని, అయితే స్థానికంగా ఉన్న కొంతమంది ఇంటి యజమానులు నాలా పై అనధికారికంగా కప్పులు వేసి మూసివేయడంతో నీరు రోడ్డుపై వరదలా పారుతున్నదని ప్రజలు తెలిపారు. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులతో పాటు పాదచారులు, ముఖ్యంగా స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. డ్రైనేజీ నీరు స్కూల్ పిల్లలపై పడటంతో వారి యూనిఫార్ములు పాడైన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు, స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి, నాలాపై అక్రమం గా వేసిన కప్పులను తొలగించి వర్షపు నీరు, డ్రైనేజీ నీరు సక్రమం గా ఓపెన్ నాలాలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సామాజిక, పర్యావరణ కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్‌లకు షెల్టర్,లైటింగ్ ఏర్పాటు

పాటిగడ్డలో బీఆర్అంబేద్కర్,బాబు జగజ్జీవన్‌రామ్‌లకు షెల్టర్,లైటింగ్‌ను ప్రారంభిస్తున్న కోట నీలిమ.విశాల్.

బేగంపేట జనవరి 27,ప్రభాతవార్త

పాటిగడ్డలో బీఆర్ అంబేద్కర్,బాబూ జగజ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు ఎండా వానాల నుంచి రక్షణ కల్పించేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుధాం షెడ్ నిర్మాణం చేయడంతో పాటు లైటింగ్‌ను ఏర్పాటు చేసారు.ఈ షెడ్ ను సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ తాము గతంలో ఇచ్చిన హామీ మేరకు డా.బీఆర్.అంబేద్కర్,బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు షెల్టర్,లైటింగ్ ఏర్పాటు చేసామని తెలిపారు. హామీ ఇచ్చిన విధంగా దాతలను ఆమె అభినందించారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వలక్షణం అని ఆమె అన్నారు.ఈ సందర్భంగా విశాల్ సుధాం,చిరంజీవి తదితరులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో తోడుగా నిల్చిన జై భీమ్ మాల సంక్షేమ సంఘం, మాదిగ మహాజన సమితి సభ్యులను కోట నీలిమ అభినందించారు.

నేడు సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం : ఎంఇఓ

నార్సింగి, జనవరి 27 ప్రభాతవార్త :

గండిపేట మండల పరిధిలోని విద్యార్థులకు జరిపే సిఎం కప్ పోటీలను ఈ రోజు బండ్లగూడలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం మైదానంలో నిర్వహిస్తున్నామని ఎంఇఓ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.గంటలకు క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఉదయం ఏడు గంటల వరకే క్రీడా మైదానంకు చేరుకోవాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించడంతో పాటు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు.

దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి అడ్లూరి లక్ష్మణ్

డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్.

జూబ్లీహిల్స్, జనవరి 27, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్సీఎస్టీ సంక్షేమ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. బంజారాహిల్స్‌లోని మంత్రుల ప్రాంగణ సముదాయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ డిఫ్రెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాగా దివ్యాంగుల ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత కలిపించాలని ఉద్యోగులు మంత్రిని కోరగా సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని హామీనిచ్చారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇందూరు రోషన్, అసోసియోట్ ప్రెసిడెంట్ వినోద్, కంపెనీ సెక్రటరీ యాదయ్య, పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవడం వల్ల ఉద్యోగాలు పొందడం సులభం

: నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాట్లూరి పద్మజ

కేంద్ర పారిశ్రామిక భద్రత దళంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందిన అఖిల్ ను సత్కరిస్తున్న నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ

చిక్కడపల్లి జనవరి 27 (ప్రభాతవార్త) :

గ్రంథాలయంలో వనరులను, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం మూలంగా ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ అన్నారు. మంగళవారం అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో గన్ ఫౌండ్రీ శాఖా గ్రంథాలయంలో గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చదువుకుంటూ, కష్టపడి కేంద్ర పారిశ్రామిక భద్రత దళంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందిన గుడిసె అఖిల్ ను కార్యదర్శి పద్మజ సత్కరించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను చేరుకోవడానికి గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, అఖిల్ స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అఖిల్ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.

కూకట్‌పల్లి టైన్ ప్లానింగ్ విభాగంలో రెచ్చిపోతున్న అవినీతి తిమింగలాలు

-అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇష్టారాజ్యం

-టౌన్ ప్లానింగ్ అధికారుల సీజ్ నాటకాలు

బాలాజినగర్ డివిజన్‌లో సీజ్ కావాల్సిన సెల్లార్ బిల్డింగ్

మూసాపేట్, జనవరి 27, ప్రభాతవార్త

కూకట్‌పల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం సీజ్ ప్రక్రియలో కనీస చట్టపరమైన నిబంధనలు కూడా పాటించకుండా వ్యవహరిస్తోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. లీగల్ చిక్కులు వస్తాయన్న సంగతి తెలిసి కూడా అధికారులు అత్యంత తెలివి ప్రదర్శిస్తూ సీజ్ నాటకాలు ఆడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన అక్రమ కట్టడాలను తిరిగి విడుదల చేసే సమయంలో చట్టప్రకారం తప్పనిసరిగా చేపట్టవలసిన క్రిమినల్ చర్యలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు తెలుస్తోంది. వేసిన సీజ్ బిల్డర్లు అక్రమకంగా తొలగించినట్లయితే ఖచ్చితంగ సంబంధిత యజమాని లేదా బిల్డర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సీజ్ చేసిన భవనాలకు సంబంధించిన పంచనామాలు సిద్ధంగా ఉన్నప్పటికీ, వాటి ఆధారంగా ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు కావడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీస్ శాఖకు లేఖ రాసినట్టు చూపిస్తూ, అదే లేఖ ప్రతులను బిల్డర్లు లేదా కట్టడాల యజమానులకు పంపిస్తూ వ్యవహారాన్ని నియంత్రిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా పోలీస్ శాఖకు పూర్తి సమాచారం అందితే కూల్చివేత సమయంలో బందోబస్తు ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలకు సహకారం అందించాల్సి ఉంటుంది. కానీ ఆ స్థాయికి వ్యవహారం వెళ్లకుండా, ముందే బిల్డర్లతో సెటిల్‌మెంట్ దిశగా విషయాన్ని మళ్లిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో సీజ్ చేసిన భవనాలు కొద్ది రోజులకే సీజ్ ముసుగు తొలగించుకుని యథావిధిగా కొనసాగుతుండటం ఈ వ్యవహారంపై అనుమానాలను మరింత పెంచుతోంది. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, నోటీసుల వరకే పరిమితమవుతున్న తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. క్రింది స్థాయి సిబ్బంది భవనాల వద్ద కొలతలు తీసుకొని నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతుండగా, డిమాలిషన్ వంటి కీలక నిర్ణయాలు మాత్రం అమలుకావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా అక్రమ నిర్మాణాలు నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో స్పష్టమైన అవినీతి, అధికార దుర్వినియోగం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన భవనాలు ఎందుకు కొన్ని రోజుల్లోనే విడుదలవుతున్నాయి? పంచనామాలు ఉన్నా ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు కావడం లేదు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు నిజాయితీగా, లోతుగా విచారణ చేపట్టి అవినీతిని వెలికి తీసి బాధ్యులపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో జరుగుతున్న ఈ సీజ్ నాటకాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే కాకుండా, చట్టవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

-కార్పొరేటర్ అర్చన జయప్రకాష్

అత్తాపూర్ జనవరి27,ప్రభాతవార్త : డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో 10లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బుద్వేల్ గ్రామంలో గత రెండు దశాబ్దాలుగా చిన్న చిన్న లైన్లలో సిసి రోడ్డు, స్ట్రీట్ లైట్లు,డ్రైనేజ్ వంటి సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలు ఎవైనా ఉంటే తన దృష్టి తీసుకురావాలని జిహెచ్ఎంసి కౌన్సిల్‌లో పోరాడి నిధులు తీసుకురావడమే కాకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని అన్నారు.నా హయాంలో రాజేంద్రనగర్ డివిజన్‌ను వేగవంతంగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల నటుడు ముట్నూరి కామేశ్వరరావుకు ప్రముఖుల ఘననివాళులు

కామేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న రమణాచారి, రసరంజని కార్యవర్గం, పలువురు ప్రముఖులు

రవీంద్రభారతి, జనవరి 27 ప్రభాతవార్త : మనిషి మనసుకి తగిలిన గాయం మానకపోగా మనిషిని మూర్ఖంగా తయారుచేసి విచక్షణ కోల్పోయేలా చివరికి పగ ప్రతీకారాలకు దారితీస్తుందని, అలాంటి కథాంశంతో రూపుదిద్దుకున్నదే నల్లతాచు నీడలో నాటకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో వెలగలేరు థియేటర్ ఆర్ట్స్, ఎన్టీఆర్ జిల్లా ఏపి సమర్పణలో పోలుదాసు శ్రీనివాసరావు రచన, దర్శకత్వంలో రూపొందిన నల్లతాచునీడలో నాటకం సహజసిద్ధంగా ప్రదర్శింపబడింది. కె.శివకుమార్ కొరియోగ్రఫీ, మల్లెగోడ గంగాప్రసాద్ గీతరచన, సురభి నాగరాజు సంగీతం కూర్చబడిన ఈ నాటకంలో ప్రధాన పాత్రల్లో రాజు, రత్తమ్మ, వెంకటేష్, సంధ్య, రామకోటేశ్వరరావు, శరత్‌లు వారివారి పాత్రలకు ప్రాణంపోసి ఒప్పించి మెప్పించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. నాటక ప్రదర్శనకు ముందు రసరంజని ప్రస్తుత ఉపాధ్యక్షుడు ముట్నూరి కామేశ్వరరావు సంస్మరణసభ రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సంస్మరణసభలో పెద్దయెత్తున కామేశ్వరరావు మిత్రులు, సన్నిహితులు, పలువురు ప్రముఖులు, రసరంజని కార్యవర్గం పాల్గొని కామేశ్వరరావు నాటకరంగానికి, సంస్థకు చేసిన అపారసేవలను కొనియాడుతూ ఆయనతో తమకుగల అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని, జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఘననివాళులర్పించారు. కార్యక్రమాన్ని రసరంజని కార్యవర్గ పర్యవేక్షించింది.

యోగా ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు అపారం : ఎమ్మెల్యే తలసాని

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, జనవరి 27, ప్రభాతవార్త:

యోగా చేయడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్ నగర్‌లోని బీకే గూడ పార్క్‌లో యోగా సాధకుల కోసం రూ. 39 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన షెడ్డును కార్పొరేటర్ కొలన్ లక్ష్మీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్క్‌కు వచ్చే వాకర్స్, యోగా సాధకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంచేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. పార్క్‌లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, యోగా సాధకులు ఈ షెడ్డును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట సర్కిల్ డీసీ సుజాత, జీహెచ్ఎంసీ డీఈ మహేష్, ఎలక్ట్రికల్ డీఈ కృష్ణారావు, హార్టికల్చర్ అధికారి సైదులు గౌడ్, శానిటేషన్ డీఈ వెంకటేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ సింధూజ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు పార్థసారథి, దూబే, సాయి, అనంతరెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, అశోక్ యాదవ్, నర్సింహ, గోపి లాల్ చౌహాన్, గుడిగే శ్రీనివాస్ యాదవ్, ఖలీల్, బాలరాజ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మోడీదే : డాక్టర్ లక్ష్మణ్

విజేతలకు బహుమతులు అందచేస్తున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

ముషీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు చట్ట సభల్లో సైతం రాణించాలని మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మోదీ దేనని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ కొనియాడారు. మంగళవారం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా ముషీరాబాద్ క్రీడా మైదానంలో మహిళలకు మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన మహిళలకు స్థానిక కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్‌తో కలసి ఆయన బహుమతులు అందచేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ నారి శక్తి అభియాన్ పేరు మీద మహిళలకు నైపుణ్యం ఉన్న రంగాలలో శిక్షణ ఇస్తూ వారు ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదిగే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం భోలక్‌పూర్ డివిజన్ ఘంటసాల క్రీడా మైదానంలో మహిళలకు నిర్వహించిన కబడ్డీ పోటీలలో విజేతలకు లక్ష్మణ్ కార్పొరేటర్ పావని వినయ్‌తో కలసి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోవా రాహుల్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్‌గౌడ్, రమేష్‌రాం, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమాల్పూర్ నందు, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కంచి ముదిరాజ్, నాయకులు బద్రి నారాయణ, గడ్డం నవీన్, బొల్లంపల్లి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ప్రజలను మభ్యపెట్టేందుకే దీక్షలు

: బిజెపి నేతలు రామకృష్ణ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 27 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ బోర్డుకు ఒక ప్రత్యేకత ఉందని, భద్రతా దృష్ట్యా ఆర్మీ నిబంధనలు ఉంటాయని, అవి ఏమి తెలుసుకోకుండా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజలను మభ్యపెట్టేందుకు దొంగదీక్షలు చేయడం సరైంది కాదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం మహేంద్రహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్.కె. మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో బహుళ అంతస్థులు లేక పోవడంతో పచ్చదనం ఉందన్నారు. కంటోన్మెంట్‌లోని బంగ్లాలు, ఆర్మీ, స్థలాలను కబ్జా చేయడానికి విలీనంతో డ్రామా చేస్తున్నారన్నారు. జిహెచ్ఎంసిలోనే కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు. కాంట్రాక్టర్లకు బెల్లులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాంటప్పుడు ప్రశాంతంగా ఉన్న కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో కలపడం వల్ల కాంగ్రెస్ నాయకులకు ఏమి లాభమో తెలియజేయాలన్నారు. బహుళ అంతస్థుల పేర్ల మీద వ్యాపార సముదాయాల్లో కమీషన్లు దండుకోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని 118 నియోజకవర్గాలతో కంటోన్మెంట్ కూడా సమానంగా చేసుకొని అభివృద్ధికి నిధులు కెటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నర్సింగ్ రావ్, విజయానంద్, టోపీ శంకర్, నాగభూషణ్ రెడ్డి, ధనుంజయ చారి, సతీష్ కుమార్, వీర వర్ధన్, రాజు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత విద్వాంసులు ఓరుగంటి ఆనంద్ మోహన్ కన్నుమూత

చిక్కడపల్లి జనవరి 27 (ప్రభాతవార్త) :

ప్ర ముఖ సంగీత విద్వాంసులు, సంగీత క్షీర సాగరం వ్యవస్థాపకులు ఓరుగంటి ఆనంద్ మోహన్ (90) సోమవారం రాత్రి మృతి చెందారు. 90 ఏళ్ల వయ సులో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ జవహర్ నగర్ లో ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఎవరి వద్ద నుండి ఆర్థిక సహాయం ఆశించకుండా తన గురువు స్మరణార్థం 699 సంగీత కచేరీలను నిర్వ హించిన నిస్వార్థ జీవి. ఆకాశవాణి హైదరా బాద్ కేంద్రంలో లలిత సంగీత కళాకారు డిగా, ఢిల్లీలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అఫ్ ఇండియా కార్యాలయంలో అధికారిగా సేవ లందించారు. శాస్త్రీయ సంగీతంలో ఆయన కృషిని గుర్తించిన కంచి కామకోటి పీఠం ఆయనను ఆస్థాన విద్వాం సునిగా గౌరవిం చింది. ఎందరో యువ కళా కారులకు ప్రోత్సహించారు. సంగీత లోకానికి ఆనంద్ మోహన్ చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్చి కె వి.రమణాచారి, చిక్కడపల్లి త్యాగరాయగానస భ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.

డాలర్లు సంపాదిస్తున్న మూలాలు మర్చిపోని కవి అఫ్సర్ : గోరటి వెంకన్న

-కవి అఫ్సర్‌కు ప్రభుత్వ సిటీ కళాశాల మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డు ప్రధానం

కవి అఫ్సర్‌కు ప్రభుత్వ సిటీ కళాశాల మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డును ప్రధానం చేస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న సుప్రసిద్ధ కవి,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

చార్మినార్,జనవరి 27 ప్రభాతవార్త : ఆమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయాలలో విధులు నిర్వహిస్తూ డాలర్లు సంపాదిస్తున్నా,తన మూలాలను మరిచిపోని కవి అఫ్సర్ అని సుప్రసిద్ధ కవి,తెలంగాణ శాసన మండలి సభ్యులు గోరటి వెంకన్న అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో మంగళవారం జరిగిన ప్రభుత్వ సిటీ కళాశాలమఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డు ప్రధాన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.కవి డా.అఫ్సర్‌కు ప్రభుత్వ సిటీ కళాశాల మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మఖ్దూం అవార్డును డా.అఫ్సర్‌కు ప్రధానం చేయడం అవార్డుకే గౌరవమని తెలిపారు.కవి అఫ్సర్ కవిత్వంలో తాత్వికత,వేదన,ఆవేదన ఉంటుందని ఆయన తెలియజేశారు.వారసత్వంతో అంతర్జాతీయ స్థాయిలో మంచి సాహిత్యవేత్తగా అఫ్సర్ గుర్తింపు పొందారని,కవి కాకుండ కథకుడిగా,పరిశోధకుడిగా, విమర్శకుడిగా అఫ్సర్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమైన ఆయన తెలిపారు.పురస్కారగ్రహీత కవి అఫ్సర్ మాట్లాడుతూ మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ అవార్డు లభించటం సంతృప్తిని ఇచ్చిందని,మఖ్దూం కేవలం ఒక కవి మాత్రమే కాదు తెలంగాణలోని ప్రతీ ఉద్యమంలో భాగమయ్యారని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ కవిగా,కార్మి కోద్యమ నాయకుడిగా, అధ్యాపకుడిగా,శాసన సభ్యుడిగా తెలుగు సమాజంపై మఖ్దూం వేసిన ప్రభావం అసామాన్యమైందని తెలిపారు.డాక్టర్ యాకూబ్ మాట్లాడుతూ మగ్దూం ప్రగతి శీల భావజాలాన్ని మాత్రమే కాకుండ జాతీయ సమైక్యతను,దేశ భక్తిని తన సాహిత్యం ద్వారా చాటి చెప్పారని తెలియజేశారు.సినీ దర్శకులు, రచయిత వేణు ఊడుగుల మాట్లాడుతూ అఫ్సర్ తనకు స్ఫూర్తి నిచ్చినకవి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కటుకోజ్వాల ఆనందాచారి,ప్రభుత్వ సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్,అవార్డు కమిటి కన్వీనర్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.శాంతి,కమిటీ సభ్యులు డా.కోయా కోటీశ్వరరావు,ఐక్యూయేసి సమన్వయ కర్త డాక్టర్ జె.నీరజతో పాటు పలువురు పాల్గొన్నారు.

పోలీసు చరిత్రలో ధృవతార కెఎస్ వ్యాస్ : డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి

తెలంగాణ పోలీసు అకాడమిలో కెఎస్.వ్యాస్ 33.వ,వర్ధంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

నార్సింగి, జనవరి 27 ప్రభాతవార్త : భారతదేశ పోలీసు చరిత్రలో కెఎస్ వ్యాస్ ధృవతారలా నిలిచిపోయారని తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ పోలీసు అకాడమిలో వ్యాస్ 33.వ,వర్ధంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంకిత భావంతో విధులు నిర్వహించడంలో వ్యాస్ మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఆనాటి సమాజంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపడంలో

తెలంగాణ జాగృతిలో చేరిన బిజెపి నేతలు

కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరిన బిజెపి నేతలు

చాంద్రాయణగుట్ట, జనవరి 27, ప్రభాతవార్త : పాతబస్తీ హరిబౌలి డివిజన్ (కొత్తది) నుండి బిజెపి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెలంగాణ జాగృతిలో చేరారు. చార్మినార్ నియోజక వర్గ తెలంగాణ జాగృతి ఇంచార్జ్ పి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రాకేష్ గైక్వాడ్, అతని 50 మంది అనుచరులకు జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పాతబస్తీలో జాగృతిని బలోపేతం చేసేందుకు నేతలు, కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నేతలు విజయ కుమార్, బాను, పల్లవి, హర్షవర్ధన్, ఓంకార్, రాజు చవాన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయినీ మహాకాళి అమ్మ వారిని దర్శించుకున్న శైలజా రామయ్యర్

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్.

బేగంపేట జనవరి 27,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి ఆమె వెంట ఉండి పూజలు నిర్వహింపజేసారు. ఆలయంలో అమ్మ వారిని దర్శించుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసారు.వేద ఆశీర్వచనం అందించారు.

బండ్లగూడ డివిజన్ నర్సారెడ్డి కాలనీకి చెందిన సాజిదలీకి రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, సీనియర్ నేత పాపయ్య యాదవ్ తదితరులు.

సిడిపిఓకు సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు

చాంద్రాయణగుట్ట, జనవరి 27, ప్రభాతవార్త : సీఐటీయు హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ సీడీపీఓ పావనికి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు పాల్గొంటారని, అందుకు అనుమతించాలని కోరారు. సీఐటీయు హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు ఎం.మీనా, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. కిషన్ ఆధ్వర్యంలోని బృందం ఈ మేరకు సమ్మె నోటీసును ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిస్కారం చేయకపోగా వారిపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోర్టు పేరుతో మరో దాడి చేస్తున్నారన్నారు. అంగన్వాడీ టీచర్స్,హెల్పర్లను కార్మిక సంఘంగా గుర్తించి, వారి సమస్యలు పరిస్కారం చేయాలని కోరారు. యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్‌ను సరైన మౌలిక సదుపాయలు, మౌలిక సదుపాయాలు, మంచి నాణ్యమైన ఆహారం, సరైన ఫ్రీ స్కూల్ విద్యతో సంస్థగాతికరించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్‌ను 3వ తరగతి, సమాయకులను 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం

చార్మినార్ సీడీపీఓ పావనికి సమ్మె నోటీసు ఇస్తున్న సీఐటీయు నేతలు మీనా, కిషన్

చాలని డిమాండ్ చేశారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను అమలు చేయాలని, స్కీమ్ కార్మికులకు పే కమిషన్ నియమించాలన్నారు. క్రమబద్ధీకరణ జరిగే వరకు నెలకు రూ. 26000, రూ. 10000/లు కనీస వేతనం అమలు చేయాలన్నారు. సంబంధం లేని అదనపు పనులు అప్పగించకూడదనీ, బీఎల్ఓలు, ఎఫ్ఐఆర్ విధులు అప్పగించరాదన్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇచ్చినా వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారానికై వచ్చేనెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో టీచర్స్, హెల్పర్స్ పెద్ద ఏతున్న పాల్గొని విజయం వంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఒసి జెఎసి ఈడబ్ల్యుసీ శేరిలింగంపల్లి అధ్యక్షుడిగా బోయినపల్లి వినోద్‌రావు

-ఫిబ్రవరి 23న ఢిల్లీ జంతర్‌మంతర్ ధర్నా విజయవంతం చేయాలని పిలుపు

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త

ఓసీ జేఏసీ ఈడబ్ల్యుసీ శేరిలింగంపల్లి అధ్యక్షుడిగా బోయినపల్లి వినోద్‌రావు నియమితులయ్యారు. మధీనగూడలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓసీ జేఏసీ జాతీయ చైర్మన్ నల్లా సంజీవరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా సంజీవరెడ్డి మాట్లాడుతూ అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓసీ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన సింహగర్జనను విజయవంతం చేసిన ఓసీలకు కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సంబంధాలు ఉన్న వినోద్‌రావును ఓసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని, ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి నాటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని అ

వినోద్‌రావుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న నల్లా సంజీవరెడ్డి తదితరులు

న్నారు. అనంతరం గ్రేటర్ సేవాదళ్ చైర్మన్‌గా సైతం పని చేసినట్లు తెలిపారు. తన పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యుసీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం తనను రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షుడిగా, శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసీ కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ఓసీ జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్, సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టం అమలుకు చర్యలు చేపట్టాలి : నల్ల లక్ష్మణ్

ధర్నాచౌక్, జనవరి 27, ప్రభాతవార్త: రాజ్యాంగం కల్పించిన హక్కులలో ఒకటైన విద్యా హక్కును తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యా హక్కు చట్టం అమలుపర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మణ్ మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అమలుచేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలు, కళాశాలల సంఖ్య పెంచాలని, ప్రైవేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజులు నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 25 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, గురుకుల పాఠశాలలో, కాలేజీలలో సరైన మౌళిక వసతులు కల్పించాలని

ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

విజ్ఞప్తి చేశారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి మండల కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మోడల్ గురుకుల పాఠశాలలు తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం విద్య పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యం వీడాలని, లేనిపక్షం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీపీఎస్ నాయకులు ప్రకాష్, గజ్జల దయానంద్, ఇటుకల రాణి, రమేష్, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, అనిల్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించే అవకాశం కల్పించాలి

సైఫాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: రైతు పండించిన పంటకు రైతే ధర నిర్ణయించుకునేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని, రైతులకు బీమా వయోపరిమితిని 70 ఏళ్ళ వరకు పెంచాలని ఓసి జెఎసి డిమాండ్ చేసింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓసి జెఎసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, నల్లా సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఫీజుల్లో రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని సామాజిక వర్గాలకు క్రిమిలేయర్‌ను వర్తింపజేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లు జారీకి షరుతులు లేకుండా 5సంవత్సరాల కాలపరిమితిని కలిగియుండేలాచూడాలని, జాతీయ స్థాయిలో ఓసి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 23న చలోఢిల్లీ పేరిట జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఓసి నాయకులు తాడిశెట్టి పశుపతిగుప్తా, సోమయ్యగుప్తా, రాంబాబు, మహేష్, ప్రభాకర్‌గుప్తా పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పోలాడి రామారావు

IN THE COURT OF THE HON'BLE Pr. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO. 32 OF 2026

Between:
Anujana Patil, & another ...Plaintiffs
AND
The Abdullapurmet Tahasildar & Others ...Defendants
To
All concerned ...Defendants

NOTICE

Please take notice that the above named plaintiffs filed suit for declaration to declare that the plaintiffs are the sole legal heirs of the deceased LATE PANDARI PATIL, S/o. GOVINDU RAO he died on 14-08-2025 in respect of the open Plot i.e. SCHEDULE OF THE PROPERTY (A): All that piece and parcel of open land bearing Plot No. 357 South Part, admeasuring 100 Sq. Yards or equivalent to 83.61 Sq. Mtrs, in Sy. Nos. 387 and 416, situated at Thorrur Village, Previously Hayath Nagar Revenue Mandal, Presently Abdullapurmet Mandal, Ranga Reddy District, under Turkayamjal Municipality (Previously Thorrur Gram Panchayath), SRO Vanasthalipuram bounded as follows: North: Plot No.357 (North Part), South: Plot No.356, East: 30' Wide Road, West: Plot No.377. & SCHEDULE OF THE PROPERTY (B): All that piece and parcel of open land bearing Plot No. 63 North Part, admeasuring 133 Sq. Yards or equivalent to 111.2 Sq. Mtrs. in Sy. Nos. 932, 975 and 976, situated at Koheda Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Turkayamjal Municipality, SRO Pedda Amberpet bounded as follows: North: Plot No.62, South: Plot No.63 South Part, East: Plot. No.60, West: 33' Wide Road. Here in after called the suit scheduled properties. The above suit is posted to 05-2-2026 for appearance. Any persons intend to oppose the claim of the plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defense. If any at 10:30 a.m. on the above said date before the Hon'ble court, failing which the suit will be heard & decided exparte.

(By order of the Hon'ble court)
Sd/- A. Ram Mohan
Advocate
Vanasthalipuram
Cell NO. 9849853426

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రాక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నం: GHMC/KC-7/E/27/2025-26 తేది: 27.01.2026

క్ర.సం.1. నిట్ నం: పైన పేర్కొన్నది. పని యొక్క పేరు: 5నం.లు. GHMC కాప్రా సర్కిల్-7లో సివిల్ పనులు. మొత్తం (లక్షలలో): రూ.101.70 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ, చివరి తేదీ, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 28.01.2026 మ.3.00గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ: 31.01.2026 మ.3.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 31.01.2026 మ.3.00గం. ప్రైస్ బిడ్ తెరవు తేదీ: 31.01.2026 మ.3.01గం. కార్యాలయం పేరు, చిరునామా, ఫోన్ నం: EE కాప్రా సర్కిల్-7, GHMC, ECIL, హైదరాబాద్ 8790374055. మొత్తం: రూ.101.70 లక్షలు. తదుపరి వివరాలు : https:tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-7, GHMC.

DIPR.NO. 14559-PP/CL/ADVT/1/2025-26 తేది: 27.01.2026

మేడారం వెళ్లే పిల్లల భద్రతకు రిస్ట్‌బ్యాండ్‌ల పంపిణీ

చిన్న పిల్లల భద్రతా కార్యక్రమాన్ని ప్రారంభించిన డి.సి.పి చంద్రమోహన్

గోషామహల్,జనవరి 27ప్రభాతవార్త: రాబోయే మేడారం జాతర కోసం హైదరాబాద్ నగర పోలీసులు అఫ్జల్‌గంజ్,ఆర్.టి.సి సంయుక్త ఆధ్వర్యంలో చిన్నపిల్లల భద్రతా కార్యక్రమాన్ని ప్రారంభించారు .మంగళవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ లో మేడారం జాతరకు వేళ్లే పిల్లల భద్రత కోసం చేతికి పట్టి కట్టి గోల్కొండ జోన్ డిసిపి జి.చంద్రమోహన్ కట్టి ప్రారంభించారు. భాగస్వామ్యం ఈ చొరవ వోడాఫోన్ ఐడియా సెల్యూలార్ నెట్‌వర్క్‌తో కలిసి ఉంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరకు తల్లిదండ్రుల వెంట ప్రతి రిస్ట్‌బ్యాండ్‌లో పిల్లల కోసం నంబర్,నివాస,చిరునామాను నిల్ల చేసే ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు.స్వచ్ఛంద సేవకులు బ్యాండ్‌నే స్కాన్ చేసుకోవాలన్నారు.గొల్కొండ జిల్లా అదనపు డి.సి.పి కృష్ణగౌడ్,అదనపుడి.సి.పి ఎస్.ఐ.బి శ్యామ్‌బాబు, గోషామహల్ డివిజన్ ఎస్.సుదర్శన్,అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్,రంగారెడ్డి జిల్లా ఆర్.ఎం.శ్రీలత,ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

యుగంధర్ పట్నాయక్ కు "సేవారత్న" పురస్కార ప్రదానం

చిక్కడపల్లి జనవరి 27 (ప్రభాతవార్త : మూడు దశాబ్దాలుగా తెలుగు భాష, సంస్కృతి, కళల పరిరక్షణ కు అంతర్జాతీయ స్థాయిలో కృషి చేస్తున్న "సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం" (ఇట్కాలా) సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తున్న యుగంధర్ పట్నాయక్ కు "సేవారత్న" అవార్డు బహుకరించే కార్యక్రమం జరిగింది. మంగళవారం చిక్కడపల్లి లో సంస్థ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల ఆలిండియా రైల్వే పెన్షనర్సు వెల్ఫేర్ ఫెడరేషన్, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని యుగంధర్ ను సత్కరించారు. కార్యక్రమంలో కె.వి. భానుమూర్తి, కళా పత్రిక సంపాదకులు మహ్మద్ రఫీ, కవి , సాహితీ వేత్త డా. యం.కె. రాము, నటుడు మంత్రి భుజంగరావు, ఈటీవీ సుఖీభవ పూర్వ సహకార ప్రొడ్యూసర్ యం.వి.ఆరె. యస్.యన్. మూర్తి పాల్గొని ప్రసంగించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 57 OF 2023
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
AMEERPET BRANCH
FAPL19G-19
AND
Mrs. Sujatha & Others ...OPPONENT
To,
1. Mrs. Sujatha, W/O. Shatrughan Yadav, Aged About: 48years, Occ: Private Employe, R/O. H No. 14-1-126/1, Seetharampet, Seetharampet, Hyderabad, Telangana.
2. Mr. Nitesh Yadav, S/O. Maniklal Yadav, Aged About 21 Years, Occ: Private Employe, R/O. H.No.14-1-126/1, Seetharampet, Hyd, Telangana.
3. Mr. Dileep Kayithi, S/O. Venkat Reddy Kayithi, Aged About 29 Years, Occ: Private Employe, R/O. H No-4a Mc-135, Mg Plaza 2nd Floor Vengalrao Nagar, Ameerpet, Hyderabad, Telangana.
4. Ms. Haritha Mandava, W/O. Bhaskar Rao Mandava, Aged About 38 Years, Occ: Private Employe, R/O. H.No- 4a Mc-135, M.G Plaza, 2nd Floor, Vengalrao Nagar, Ameerpet, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 14,385/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 31 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
KHAIRATABAD BRANCH
FMSL01J-37
AND
Mr. D. Sunny Kumar & Others ...OPPONENT
To,
1. Mr. Sunny Kumar D, S/O. Venkatesh, Aged About: 30years, Occ: Police Constable, Emp Code 2607560 Govt Of Telangana, Officer Of The Inspector Of Police Station, Habeebnagar, Hyderabad, R/O. H.No.11-1-1204/1/16A, Habeeb Nagar, Mallepally, Hyderabad, Telangana.
2. Mr. Sai Ram Sandhi, S/O Balakishan S, Aged About 30 Years, Occ: Emp Code 2608866, Police Constable, Govt Of Telangana, Officer Of The Inspector Of Police Station, Habeebnagar, Hyderabad, R/O. H.No.13-2-680, Rahimpura, Mangalahat, Hyderabad, Telangana.
3. Mr. Naresh Chiluveru, S/O Venkatesh Ch, Aged About 32 Years, Occ: Police Constable, Emp Code 2607587 Officer Of The Inspector Of Police Station, Habeebnagar Hyderabad, R/O. H.No.12-1-485/59/14, Shamnagar, Asifnagar, Hyderabad, Telangana.
4. Mr. Sai Kumar Chary Kasoju, S/O Sadanand Chary K, Aged About 33 Years, Occ: Police Constable Emp Code 2607554 Officer Of The Inspector Of Police Station Habeebnagar Hyderabad, R/O. H.No. 9-5-27/6, Ibrahim Bagh, Golconda, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 5,743/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 32 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
KHAIRATABAD BRANCH
FKBT28J-10
AND
Mrs. P. Seethalatha & Others ...OPPONENT
To,
1. Mrs. Seethalatha Patluri, W/O. Srinivasa Swamy, Aged Ibrahimpatnam, Occ: Pandit Gr II Emp Code 1426913, School Educational Department, Govt Of Telangana, Hyderabad, Telangana.R/O. Plot No 134 Road No 3, Andhra Kesari Nagar, Vanasthalipuram, Hyderabad, Telangana.
2. Mr. Srinivasa Swamy Peram Booduri, S/O. Ramarathvoun P. Aged About 50 Years, Occ: Regional Business Manager, Dept Sales, Emp Code: 0387 V N R Seeds Pvt Ltd, Chattisgarh, M P. R/O. Plot No.134, Road No.3, Andharakasarinagar, Vanasthalipuram, Hyderabad, Telangana.
3. Mr. Sulochana Baddam, W/O. Ram Reddy V, Aged About 45 Years, Occ: School Assisatant Emp Code 1420252 Govt Of Telangana, Yacharam R R Dist, R/O. H.No.4-12-191 Plot No.26, Sainagar Colony, Bhagyalathanagar, Vanasthalipuram, Hyderabad, Telangana
4. Mr. Sumalatha Addala, W/O. Venkat Reddy A, Aged About 44 Years, Occ: School Assistant Emp Id 1438523 Department Of Education Govt Of Telangana, Hayathnagar, R/O. F.No.C-110, Smart City Aprts Shakthinagar, Near Chinthalkunta Check Post, Saroornagar, Hyderabad, Telangana.
5. Mr. Ramaprabha Gundlapalli, W/O. Venkata Ramana G, Aged About 53 Years, Occ: School Asst English Id No 1423367 Govt Of Telangana, Hayathnagar, R/O. H.No.5-4-417, Kamalanagar Road No.8, Opp.Hmda Park, Vanasthalipuram, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 13,974/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 30 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
KHAIRATHABAD BRANCH
FMST01F-39
AND
Mr. B. Mallesh & Others ...OPPONENT
To,
1. Mr. Mallesh B, S/O. Buchaiah, Aged About: 66years, Occ: Pensioner, R/O. H No -3-5-948/33, Gandhikuteer, Narayana Guda, Himayath Nagar, Hyderabad, Telangana.
2. Mr. Shiva Prasad Nalturi, S/O. Narasimha N, Aged About 44 Years, Occ: Topaz Housekeeping Experts And Caterers Irdai Basheerbagh Hyderabad, Telangana R/O. H No.3-5-948/15, Narayanaguda Gandhi Kuter, Himayath Nagar, Hyderabad,Telangana.
3. Mr. Veera Nageswara Rao Dronadula, S/O. Raghava D, Aged About 50 Years, Occ: Police Constable Id N.141 Police Department Govt Of Andhra Pradesh Sarcpl Amberpet, Hyderabad, Telangana. R/O. H No.3-16-99/2/41/C Kamakshipuram St No.3, Venakta Reddy Nagar, Ramanthapur, Hyderabad, Telangana.
4. Mr. Raghu Sai Bandapalli, S/O. Mallesh B, Aged About 34 Years, Occ: Business, R/O. H No.3-5-948/33, Gandhi Kuter Narayanaguda, Himayathnagar, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 4,414/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 63 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
CHAMPAPET BRANCH
KHC01L05J-29
AND
Mr. N. MADHU & Others ...OPPONENT
To,
1. Mr. Madhu Nenavath, S/O. Pandya N, Aged About 34years, Occ: Business, R/O. Neredugommu Mandal, Padamati Thanda Village, Nalgonda Dist., Telangana.
2. Mr. Balu Nenavath, S/O. Pandya N, Aged About 48years, Occ: Driver, Emp Code:-214763, Tsrtc, Ranigunj-2, R/O. H.No:-9-1-157, Katikonikunta, Champapet, Hyderabad, Telangana.
3. Mr. Koti Jatavath, S/O. Bichya J, Aged About 52years, Occ: Business, R/O. H.No:-6-126/A, Plot No:-37, Durganagar Colony, Hayathnagar, Hyderabad, Telangana.
4. Mr. Yandadi Chejarla, S/O. Ramanaya Chejarla, Aged About 38years, Occ: Business, R/O. Plot No:-65e/P, Prashanthi Hills, Meerpet, Rangareddy, Hyderabad, Telangana.
5. Mrs. Padma Nenavath, W/O. Madhu N, Aged About 31years, Occ: Business, R/O. Padamati Thanda Village, Neredugommu Mandal, Nalgonda Dist., Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 1,03,772/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 66 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
AMEERPET BRANCH
FAPT33J-30
AND
Mr. V. Raja Shekar Reddy & Others ...OPPONENT
To,
1. Mr. Rajashekar Reddy Vancha, S/o. Kondal Reddy, Aged about 34years, Occ: U2, Emp Code:-471008, Tech Mahindra, BPS-1 Department, Tech Mahindra Limited, Hyderabad, R/o. Plot No:-599, Flat No:-302, Raaga Nilayam, 6th Phase, KPHB Colony, Hyderabad, Telangana.
2. Mr. Srinivas Reddy Edulakanti, S/o. Thirupathi Reddy E, Aged about 48years, Occ: Sr. Prof Project Management, Emp Code:-11501671, GDN Bangalore Cluster Deutsche Bank Project Department DXC Technology India Pvt Ltd, Hyderabad, R/o. Plot No:-238/B, Mayuri Nagar, Miyapur, Hyderabad, Telangana.
3. Mr. Venu Chitti, S/o. Bhaskar Reddy C, Aged about 40years, Occ: Software Engineer, Emp Code:-CSE023, Conrep Solutions Pvt Ltd., Begumpet, R/o. H.No:-3-60/24/402, Srikan Nivas, Kompally, Secunderabad,Telangana.
4. Mr. Bhaskar Reddy Poreddy, S/o. Thirupathi Reddy P, Aged about 35years, Occ: Sales Executive, Emp Code:-E51134, Classic Dept Sun Pharma Hyderabad, R/o. Plot No: 121, Bachupally, Medchal Malkajgiri, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 37,756/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
ACP CF NO : 194 OF 2024
Between :
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
KHAIRATABAD BRANCH
FKBL12P-31
AND
Mr. S. Vijay & Others ...OPPONENT
To,
1. Mr. Vijay Siliveri, S/O. Devadas, Aged About: 34years,

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

: వాసవి హాస్పిటల్స్ చైర్మన్ జయప్రకాశ్ రావు

ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యులు, చిత్రంలో నాచం సుధాకర్, దేవత శ్రీనివాసరావు తదితరులు

మలక్ పేట, జనవరి 27, ప్రభాతవార్త:

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వాసవి హాస్పిటల్ చైర్మన్ కొత్తూరు జయప్రకాష్ రావు, ఆస్పత్రి కార్యదర్శి కొండ్లే మల్లికార్జున్, కోశాధికారి మ్యాడం దయాకర్ లు పేర్కొన్నారు. చాదర్ ఘాట్ లోని ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నాచం సుధాకర్, వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాసరావుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వందలాది మంది ప్రజలు ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు. అదే విధంగా నిర్వాహకులు నాచం సుధాకర్, దేవత శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బిపీ,పల్స్, ఇసిజి, కార్డియాలజీ, గైనకాలజీ, ఇఎన్టి, డెంటల్, జనరల్ మెడిసిన్ తదితర విభాగాలలో వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు వెయ్యి మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి దాదాపు రెండు లక్షల విలువ గల మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి లక్ష్మీనారాయణ, శ్రీరామ్, కున వెంకట గోపాలకృష్ణ, బెజగం సత్య శ్రీనివాస్, కటకం శివకుమార్, మహంకాళి జగదీష్, కృష్ణ కుమార్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

30న పోచమ్మ దేవాలయంలో అన్నదానం : చైర్మన్ బాబు శ్రీనివాస్

ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పోచమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, జనవరి 27, ప్రభాతవార్త:

మలక్ పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో ఈ నెల 30వ తేదీ శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయం కమిటీ చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ లు తెలిపారు. శ్రీ పోచమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి విచ్చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సారా శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయం

కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న కాలనీ ప్రతినిధులు

హయత్ నగర్, జనవరి 27 ప్రభాతవార్త:

కాలనీ పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా దానిని కాపాడుకోవాలన్న సంకల్పంతో అందరూ కలసి సంక్షేమ భవనాన్ని నిర్మించుకోవడం అభినంద నీయమని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఆకాష్ నగర్ కాలనీలో కాలనీ వాసులు సొంత నిధులతో నిర్మించుకున్న సంక్షేమ సంఘం భవణాన్ని ఆయన మంగళ వారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరో రెండు వారాల్లో మీ కాలనీ పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ను ఏర్పాటు చేయిస్తా నన్నారు. సీఎస్ఆర్ కాలనీ, నంది హిల్స్, వరద నగర్, గ్రీన్ సిటీ, చండీశ్వరి కాలనీ నుండి ఆకాష్ నగర్ కాలనీకి కనెక్టివిటీ రోడ్లను మరో వారం రోజుల్లో పూర్తి చేసుకోబోతున్నా మని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు లక్ష్మారెడ్డి, మహేష్, లింగారెడ్డి పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మహిళలకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ సౌభాగ్యనగర్ కమ్యూనిటి హాల్‌లో లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణను అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా టైలరింగ్ వంటి వాటిలో శిక్షణ పొంది స్వయం ఉపాధిని ఏర్పరుచుకుని ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సిఇఒ నాగరాజు, ఎల్‌బినగర్ ఇంఛార్జి బండి ప్రభావతి, బిఆర్ఎస్ నాయకులు వరప్రసాద్‌రెడ్డి, తిలక్‌రావు, రాకేష్ ఠాగూర్, నర్సింహాగుప్తా, చంద్రశేఖర్‌రెడ్డి, కళావతి, శబానా, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో వళనసంవర్ధక శాఖలో జెన్జ్ ఎంప్లాయీగా ఎంపికై జిల్లా కలెక్టర్ నేతల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నాదర్‌గుల్ ప్రభుత్వ పశువైద్య ఆరోగ్య ఉపకేంద్రం వి.ఎల్.ఓ. కె.రతన్

వాజ్‌పేయి నగర్ ఆర్‌యూబీ, సఫిల్‌గూడ సబ్‌వే పనులకు శంకుస్థాపన

- రెండేళ్లలో పూర్తి చేస్తాం : ఎంపి ఈటల రాజేందర్

నేరేడ్‌మేట్, జనవరి 27,ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ప్రజల చిరకాల కోరికగా ఉన్న రైల్వే అండర్‌బ్రిడ్జి, సబ్‌వే నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. వాజ్‌పేయి నగర్ రైల్వే గేటు స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి, సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రైల్వే అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.80.47 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గతంలో కేంద్రం–రాష్ట్రం సంయుక్త నిధుల విధానం వల్ల అనేక రైల్వే ప్రాజెక్టులు ఆలస్యం అయ్యాయని, అయితే 2022లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని రైల్వే ప్రాజెక్టులకు పూర్తిస్థాయి నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించే విధానాన్ని అమలు చేసిందని చెప్పారు. దాంతోనే హైదరాబాద్ పరిధిలో అండర్ బ్రిడ్జిలు, పాదచారి వంతెనల నిర్మాణాలకు వేగం పెరిగిందన్నారు.రోజుకు లక్షల

వాహనాలు ప్రయాణించే ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే నగర పరిధిలో వందకు పైగా ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, పాదచారి వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామని తెలిపారు. రెండో దశ నగర రైలు మార్గాల పనులకు వెయ్యి కోట్లకు పైగా ఖర్చు అయ్యిందని, రాష్ట్రం నుంచి రావాల్సిన వాటా రాకపోయినా రైల్వే శాఖే మొత్తం నిధులు భరించి పనులు పూర్తి చేసిందన్నారు.ప్రజల కోణంలోనే తాను పనిచేస్తానని, పదవులు శాశ్వతం కావని ప్రజలే శాశ్వతమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సూచించిన అభివృద్ధి పనులన్నింటికీ పూర్తి సహకారం అందిస్తామని, ఈ బ్రిడ్జిలను రెండేళ్లలో పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సభలు బలప్రదర్శన వేదికలుగా మారకూడదని, పరస్పర గౌరవంతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని సూచించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోనూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జ్ఞానం రాజ్యలక్ష్మి, శ్రవణ్ కుమార్, మీనా ఉపేందర్ రెడ్డి, గున్నల సునీత శేఖర్ యాదవ్, కొంతం దీపిక నరేష్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత యాదవ్, సబితా కిషోర్ గౌడ్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాల కృష్ణ, అదనపు డివిజన్ మేనేజర్ కే. ముత్యాల నాయుడు, రామారావు, దక్షిణ మధ్య రైల్వే ప్రజాసంబంధాల అధికారి శ్రీధర్ రావు, ఉప ప్రధాన మేనేజర్ ఉదయ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షితంగా వాహనాలను నడపాలి : ఆర్టిఓ లెక్కల కిష్టయ్య

మలక్ పేట ,జనవరి 27, ప్రభాతవార్త:

వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తు సురక్షితంగా వాహనాలను నడపాలని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలని పురస్కరించుకొని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో మలక్ పేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలోని పాఠశాలలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపవద్దని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. వాహనదారులు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విస్తృతంగా ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు

విద్యార్థులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు తదితరులు

పలు ప్రాంతాలలో ర్యాలీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలు వాహనదారుల సురక్షిత ప్రయాణాల కోసమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు నరేంద్ర పాల్ సింగ్, రాధిక బలరాం, ఏఎంవిఐలు జాన్, మధుసూదన్ రెడ్డి, రజిని, ఆశ్రఫ్ ఖాన్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ టు హైదరాబాద్..వస్తారు.. దోచేస్తారు...

-అంతరాష్ట్ర స్నాచింగ్ దొంగలు అరెస్ట్ ..మహిళలు అప్రమత్తంగా ఉండాలి: ఎల్బీ నగర్ డిసిపి

మన్సూరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:

నగరంలో వరుసగా చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్న ఆంధ్ర రాష్ట్ర ఇద్దరు పాత నేరస్థులను మంగళవారం చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి 11 తులాల బంగారు ఆభరణాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పటు చేసిన సమావేశంలో ఎల్బినగర్ డీసీపీ డాక్టర్ అనురాధ తెలిపిన వివరాల ప్రకారం.. న్యూఢిల్లీ సాగర్పూరు చెందిన అక్షయ్ కుమార్ ఆలియస్ అక్షయ్ శర్మ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. హర్యానా, గురుగ్రామ్, లక్ష్మణ్ విహార్‌కు చెందిన రోహిత్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. ఇద్దరు స్నేహితులు సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ చేసుకున్నారు. ఢిల్లీతో పాటు మహారాష్ట్రలోని నాగపూర్ నగరంలో పలు చోరీలకు పాల్పడ్డారు. వీరికి అనేక నేరాల చరిత్ర ఉంది. అక్షయ్ కుమార్ 2017 నుండి 2019 మధ్యలో ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లో 10 కేసులు నమోదై ఉన్నాయి. రోహిత్‌పైన ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలోని నాగ్పూర్ సిటిలో రెండు కేసులు నమోదయ్యాయి. ఇద్దరు నిందితులను జూలైలో నాగ్పూర్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఇద్దరు ఈనెల 17 వ తేదీన ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వచ్చి . సికింద్రాబాద్ లోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ హాస్టల్ ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం తెల్లవారు జామున చోరీ చేశారు. దింతో ఇద్దరు కలిసి బైక్ తిరుగుతూ నాచారం, జవహర్ నగర్ షామీర్పేట్, హయత్ నగర్,నాగోలు, చైతన్యపురి పోలీస్ స్టేషర్ల్ పరిధిలో (7) చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. అనంతరం సికింద్రాబాద్ లోని సంగీత థియేటర్ వద్ద చోరీ

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ అనురాధ

చేసిన బైక్ ను వదిలేసి ఢిల్లీకి పారిపోయారు. అప్రమత్తమైన పోలీసులు ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరావు, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య పర్యవేక్షణ లో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతంలోని సీసీ టీవీ పుటేజీ, టవర్ లోకేష్, సిడిఆర్ అనాలిసిస్ వంటి సాంకేతిక ఆధారాలతో చైతన్యపురి డిఐ గురుస్వామి నేతృత్వంలోని బృందం ఢిల్లీకి వెళ్లి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి దాదాపు 11 తులాల బంగారు అభరాలు, రెండు వబైల్ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అతి తక్కవ సమయంలో కేసును ఛేదించిన చైనత్యపురి పోలీసులను డీసీపీ అభినందించి రివార్డులను అందజేశారు. డీసీసీ అనురాధ మాట్లాడుతూ ఇటీవలి చైన్ స్నాచింగ్ ఘటనల దృష్ట్యా, రద్దీగా ఉండే ప్రాంతాల్లో నిర్మానుష్య ప్రాంతాల్లో నడిచేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్బీ నగర్ డిసిపి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ ఆడిషనల్ డీసీపీ కోటేశ్వరావు, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, చైతన్యపురి సిఐ సైదులు, డీఐ గురుస్వామి. ఎస్ఐఐలు రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీ ఈటలకు వినతి

ఈటల రాజేందర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జనవరి 27 ప్రభాతవార్త: మల్కాజ్గిరి లోక్‌సభ సభ్యుడు ఈటెల రాజేందర్‌ని మేడ్చల్ రూరల్ జిల్లా ప్రబారి సామ రంగారెడ్డి సమక్షంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి కొత్తపేట డివిజన్ ప్రజాసమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తపేట డివిజన్ పరిధిలో నివసిస్తున్న రజక(ధోబీ) సంఘ సబ్యుల జీవనోపాధికి ఉపయోగపడే విధంగా, మూసీనది సమీప ప్రాంతంలో ధోబీ ఘాట్‌ను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా స్నేహపురికాలనీ కమ్యూనిటీ హాల్‌కు ఫస్ట్‌ఫ్లోర్ నిర్మాణం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివి జన్ అధ్యక్షులు మంచి రాజేష్‌కుమార్, జిల్లా నాయకులు సుందర్‌నారాయణ, కొర్లపల్లి స్వామి, రమేష్‌చారి, గట్టు మహేష్‌కుమార్, ర్యాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిసికి వినతి

సరూర్‌నగర్, జనవరి 27 ప్రభాతవార్త:



బడంగ్‌పేట్ డిసి సరస్వతికి వినతి పత్రం ఇస్తున్న గుర్రంగూడ సీనియర్ నాయకురాలు గుర్రం లక్ష్మీ నరసమ్మ

మహేశ్వరం నియో జకవర్గం జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గుల్ డివిజన్–57 లోని గుర్రంగూడ సమస్యలను పరిష్కరించాలని సీనియర్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన గుర్రం లక్ష్మీనర్సమ్మ కోరారు. ఈ మేరకు ఆమె పలువురు కాలనీవాసులతో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ సరస్వతిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్రం గూడ పాత గ్రామం, కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపా లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా గుర్రంగూడ వైపు నుండి తిరుమల నగర్ చౌరస్తా నుండి శ్రీశ్రీ హోమ్స్ గుండా అల్మాస్‌గూడ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉందనీ ఈ నేపథ్యంలో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు.వినతికి స్పందించిన డిసి సరస్వతి రోడ్డు పనులు చేయిస్తానని హామీనిచ్చారని లక్ష్మీ నరసమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌నగర్‌కు చెందిన నారాయణ, అంజు, ఆదిత్యనగర్ ఫేస్–3కి చెందిన యాదగిరిచారి, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకాలనీలో కార్పొరేటర్ రజితరెడ్డి పర్యటన

ఉప్పల్, జనవరి 27 ప్రభాతవార్త : ఉప్పల్ శ్రీ రామ కాలనీలో మంగళ వారం స్థానిక కార్పొరేటర్ మందముల పరమేశ్వర్ రెడ్డి పలు కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. పలు కాలనీలో భూగర్భ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలో శ్రీ రామకాలనీలో మిగిలిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులను పూర్తి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం జలమండలి అధికారులు రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నేతలు తీగ సుధాకర్, మాశెట్టి రాఘవేంద్ర, కన్నమైన నరేష్, రంగ భాస్కర్ గౌడ్, అన్నపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇస్మాయిల్ , షాబుద్దీన్, గుమిడెల్లి శ్రీనివాస్, కుమ్మరి సాయి, గుమిదేల్లీ శ్రీకర్, తీగ గిరి, జగన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

శ్రీరామకాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

రామంతాపూర్‌లో అభివృద్ధి పనుల పరిశీలన : శ్రీవాణి

రామంతాపూర్, జనవరి 27 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ పరిధిలోని కామాక్షి పురంలో సిసి రోడ్డు, భరత్ నగర్‌లో వరద నాటి కాలువ, శాంతినగర్‌లో వరద కాలువ, వాసవి నగర్‌లో సిసి రోడ్డు, శ్రీనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్‌లో చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా, పనుల వేగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయి, తమ్మల రవి, కల్మకల లింగం, శీలం సుధ, వీణ, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి, గడ్డం సాయికిరణ్ తదితరులు

చింతల్‌బస్తీలో కమ్యూనిటిహాల్‌కు శంకుస్థాపన

కమ్యూనిటిహాల్‌కు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో శివాజి మహరాజ్ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమ్యూనిటి హాల్ స్థానికులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రఘుపతినాయక్, దండుగుల కృ ష్ణ, శేఖర్, రవి, యాదయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం

సిసి రోడ్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో రూ.35లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎం.వి.రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి మామిడి జగన్నాథ్ రెడ్డి, రమేష్‌గౌడ్, వేణుగోపాల్, జగన్మోహన్ పాల్గొన్నారు.

విష్ణుపురి కాలనీ వీరాంజనేయ స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

మేడిపల్లి విష్ణుపురి శ్రీ వీర ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, శ్రీ వీరాంజనేయ స్వామి భక్తులు

మేడిపల్లి, జనవరి 27 ప్రభాతవార్త ;

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి విష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 25 నుండి 27 వరకు భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూ కాలనీ, హ్యాపీ హోమ్స్, ఆర్టీసీ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం కాలనీ, సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తుంగతుర్తి రవి మాట్లాడుతూ .. 2007 సంవత్సరం నుండి భక్తుల సహకారంతో నిరంతరంగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతి యేటా అన్నదానం నిర్వహిస్తున్న కృష్ణ మూర్తికి కృతజ్ఞతలు తెలుపిన తుంగతుర్తి రవి, ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో రామ్ గోపాల్ రావు, అమర్,యాదగిరి, రవి, బి.బాబురావు,నాగేశ్వర్ రావు, దాసు, శ్రీశైలం, సతీష్, రమేష్,సాయిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న అష్టాదశ శక్తిపీఠాల పూజలు



శ్రీరేణుకఎల్లమ్మదేవి, శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారు

ఎల్.బి.నగర్, జనవరి 27 ప్రభాతవార్త:

మాఘ మాసం, మాఘ పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి ఒకటవ తేదీన అష్టాదశ శక్తిపీఠాల పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీరేణుకఎల్లమ్మదేవి, శ్రీవిజయదుర్గాదేవి దేవాలయం శ్రీమాతా శక్తిపీఠం దేవి ఉపాసకురాలు వెంకటమ్మ తెలిపారు. కొత్తపేట న్యూ మారుతినగర్ రోడ్‌నెంబర్ 5లోని శ్రీరేణుకఎల్లమ్మదేవి, శ్రీవిజయదుర్గాదేవి దేవాలయంలో ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి రోజున అష్టాదశ శక్తిపీఠాల పూజా కార్యక్రమాలు నిర్వహించడం